సూర్య
18 వ వసంతంలోకి ...

శనివారం 25 జనవరి 2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




## ఇరుకు రోడ్లతో ఇక్కట్లు



**దిలావర్ పూర్ , సూర్య మేజర్ న్యూస్**

దిలావర్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో ఇరుకైన రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాల్వ గ్రామం నుండి బీరవెల్లి తదితర గ్రామాలకు వెళ్లేవారు ప్రయాణించే రోడ్డు గ్రామంలో మలుపులతో కూడిన ఇరుకు రోడ్డు ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒకవైపు నుండి పెద్ద వాహనం వస్తే మరోవైపు నుంచి ఏ వాహనం వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వాహనదారుల సౌలభ్యం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామపంచాయతీ లో కొనసాగుతున్న గ్రామసభలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన అర్హుల జాబితాను గ్రామసభలో చదివి వినిపించడం జరుగుతుందని,ఈ జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ప్రజా పాలన సేవ కేంద్రాలు, గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ సాగుకు యోగ్యం కానీ భూములకు రైతు భరోసా పథకం వర్తించదని, వ్యవసాయ సాగు జరిగే భూములకు ఖచ్చితంగా పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు.వ్యవసాయ కూలీలు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (ఉర్దూ మధ్యమం)ను సందర్శించి పాఠశాల పరిసరాలు, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవ్వాలని, ఉత్తీర్ణత శాతం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. వంటగదిలో సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలు వంట సమయంలో వినియోగించాలని, విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన బోధన అందించాలని విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### రేపటి భవిష్యత్తు కోసం బాలికలను

## కాపాడుకుందాం

### - జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి






**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

రేపటి భవిష్యత్తు కోసం బాలికలను కాపాడుకుందామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటి బచావో-భేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలిక రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్లలను బతికించుకుందామని, వారిని చదివించుకుని వారి హక్కులను కాపాడుకుందాం అని, బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దామని అన్నారు. విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలని, ఎన్ని ఆటంకాలు వచ్చిన ఎంచుకున్న లక్ష్యం వైపుగా నడవాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, భేటి బచావో- భేటి పడావో సంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. భేటి బచావో - భేటి పడావో కార్యక్రమంపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. జిల్లాలో భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ., బాలల పరిరక్షణ సమితి అధికారి ఆనంద్, సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో న్యాయం చేయాలని యువకుడి ఆవేదన

**ముధోల్, జనవరి 24,సూర్య మేజర్ న్యూస్ :** ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయం జరిగిందని ముత్యపువార్ గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి రీత్యా మంగలి పని చేస్తూ, కటింగ్ షాప్ నిర్వహిస్తున్న నాకు ఇందిరమ్మ ఇళ్ళు రాలేదని అన్నారు.గ్రామంలో వ్యవసాయ భూములు కలిగివుండి, పక్కా ఇల్లులు ఉన్నావాళ్ల పేర్లు జాబితాలో ఏ అర్హతతో




వచ్చాయని ప్రశ్నించారు. ఒకే కుటుంబంలో రెండు, మూడు ఇందిరమ్మ ఇండ్లు రావడం ఏమిటని,సర్వే పారదర్శకంగా చేయలేదని అన్నారు.ముధోల్లో మూడు వేల పైన ఇండ్ల సర్వే చేస్తే 1617 ఇండ్ల అర్హుల జాబితాలో ఆర్థికంగా బలంగా ఉన్నవారికి, రాజకీయ పలుకుబడి ఉన్నావారికే లబ్ధికలిగిందని ఆరోపించారు.

### గుడిసెలో ఉండే పేదోడికి

## ఇల్లు ఇవ్వండి సారు...

**తలమడుగు జనవరి 24 సూర్య మేజర్ న్యూస్:**

గుడిసెలో ఉన్న పేదోడికి ఇల్లు లేదు కని బంగ్లాలో ఉన్నోడికి మాత్రం ఇల్లు సంక్షేనా ఇదెక్కడి సర్వే ఇది ఎక్కడి న్యాయం అంటూ అధికారులపై



మండిపడ్డ తలమడుగు గ్రామ ప్రజలు. ప్రజా పాలనలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్లపై, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలపై ఈ ప్రభుత్వం గ్రామ గ్రామాన అధికారుల సమక్షంలో గ్రామ సభలను నిర్వహిస్తోంది. ( మిగితా....2లో )

## దాభా కె గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఇచ్చోడ, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దాభా కె గ్రామంలో శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా అంబెడ్కర్ భవనం వద్ద సీసీ ఏర్పాటు కొరకు రూ. 3 లక్షలతో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో యువకులు నిర్వహిస్తున్న క్రీ.శే. జాధవ్ లక్ష్మణ్ స్మారక క్రికెట్ టౌర్నమెంట్ ముగింపుకు హాజరయి గెలుపొందిన టీములకు బోథ్



ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సొంత డబ్బులు రూ. 25,000/- బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ క్రీడల్లో యువకులను ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనుల నిర్మాణానికి శంకుస్థాపన

**రామకృష్ణాపూర్,సూర్య మేజర్ న్యూస్.**
క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులో 3.64 లక్షల రూపాయల జనరల్ ఫాండ్ నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ గడ్డం విజయలక్ష్మి - రాజు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. వార్డు ప్రజల సౌకర్యార్థం అనేక అభివృద్ధి పనులను పది సంవత్సరాల కాలంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్, ఐదు సంవత్సరాలు కౌన్సిలర్గా నిరంతరం అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసినట్లు చెప్పారు. పది సంవత్సరాలు సహకరించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. అనంతరం వార్డు ప్రజలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, లలిత,కవిత,చెరాలు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి నీటిని విడుదల చేయించాలని కలెక్టర్ కు సోన్ గ్రామస్తుల వినతి



**సోన్,జనవరి24,సూర్య మేజర్ న్యూస్:**
గోదావరి నదిలోకి ఎస్ ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేయించాలని సోన్ గ్రామస్తులు శుక్రవారం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం గోదావరి నదిలో చేపల వేటకు వచ్చిన ఎవరో క్రిమిసంహారక మందులు కలపడం వల్ల, గోదావరి నదిలోకి మేతకు వెళ్లిన గేదెలు చనిపోవడం జరిగిందని, గోదావరి నదిలో ఇంకేమైనా క్రిమిసంహారక మందులు గాని, ఏమైనా అవశేషాలు గాని ఉన్నాయేమోనని గ్రామస్తులు భావించి ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేస్తే అవశేషాలు కొట్టుకొని పోయి, గేదెలకు, పశువులకు ఎలాంటి హాని జరగకుండా ఉంటుందని, కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి న్యాయం చేయాలని గ్రామస్తులు తెలిపారు.

గ్రామ సభలో

## గందర గోళం

**- అర్హుల పేర్లు లేవని పలువురి ఆందోళన -గ్రామ సభకు ఆలస్యంగా హాజరైన ఎంపిడిఓ, ఎమ్మార్వో**



**కడెం,జనవరి 24 సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన గ్రామసభ రసభాసగ సాగింది. ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామ సభ పది గంటలు దాటిన రావాల్సిన ముఖ్య అధికారులు రాకపోయే సరికి పంచాయతీ అధికారి మౌనిక తదితర అధికారులు గ్రామ సభను ప్రారంభించారు.



ముందుగా పంచాయతీ అధికారిని గ్రామ సభ తీర్మానాన్ని వినిపించి, తరువాత 4 రకాల అర్హుల జాబితా చదువుతున్న సందర్భంలోనే పలువురు గ్రామస్తులు అర్హత ఉన్న జాబితాలో తమ పేరు రాలేదని రభస చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు ఇంకా ఎన్ని సంవత్సరాలు ఓపిక పట్టాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉన్న అధికారులకు సమాధానం ఏం చెప్పాలో తెలియలేదు, అంత ఆన్లైన్ లోనే జరిగింది, దీని గురించి సరిగా మాకు తెలియదు అంటూ సమాధానాలు అందించారు .ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో, కొత్త రేషన్‌కార్డుల జాబితాలో తమ పేర్లు లేవని అర్హత ఉన్నా తమ పేర్లను ఎందుకు చేర్చలేదని పలువురు గ్రామస్థులు అధికారులను నిలదీశారు. చాలా మందికి భూమి ఉన్నప్పటికీ వారిని ఎందుకు అర్హుల జాబితాలో చేర్చారంటూ నిలదీశారు. దీంతో ఆందోళనలు తగ్గించడానికి అధికారులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారందరికి ఇస్తామని నచ్చచెప్పడంతో శాంతించిన గ్రామస్తులు జాబితాలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు ఇవ్వడంతో వాటిని స్వీకరించారు. ఇట్టి గ్రామ సభను ఖానాపూర్ సిఐ సైదా రావ్, ఎస్సై కృష సాగర్ రెడ్డి పర్యవేక్షించారు.

**ఆలస్యముగా గ్రామ సభకు వచ్చిన అధికారులు**

ఉదయం 9 గంటలకు హాజరు కావలసిన స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో అరుణ సూపర్వైజర్ ఎమ్మార్వో సుజాతలు గ్రామసభకు ఆలస్యంగా హాజరయ్యారు. గ్రామసభ ముగిసే అరగంట ముందు ఎమ్మార్వో సుజాత, గ్రామసభ ముగిసి దరఖాస్తులను తిరిగి స్వీకరిస్తున్న సమయంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో అరుణ హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు వచ్చి గ్రామ సభను ప్రారంభించి, అర్హులను గుర్తించి న్యాయం చేయాల్సిన అధికారులు, వేరే పనుల వల్ల ఆలస్యంగా వచ్చి గ్రామ సభలో సరైన అర్హులను గుర్తించకుండా మళ్లీ దరఖాస్తులను స్వీకరించి, అందే పథకాలు ఆలస్యం అవుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. ఇకనైనా రానున్న కాలంలో నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు అందించాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సర్వే నిర్వహించిన సమయంలో ఆన్లైన్లో పేరు వచ్చి ఇంటికి కావాల్సిన స్థలము మరియు ఫోటోలు తదితర విషయాలను ఆన్లైన్ సర్వే ద్వారా వివరించిన కూడా నేడు ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పేరు రాకపోవడంతో ఒకరిద్దరు అర్హులు అధికారులను నిలదీశారు . వారికి అధికారులు ఆన్లైన్ విషయంలో ఏదైనా తప్పు జరిగి ఉండొచ్చు వాటిని సరిచేసుకునుటకు మరో మారు దరఖాస్తు ఫారం నింపి ఇవ్వాలని తెలియజేయడంతో నిజమైన అర్హులు మరోసారి పారాలను నింపి అధికారులకు అందించారు . ఇకనైనా అలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఇందులో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలో ఉండే పేదోడికి

## ఇల్లు ఇవ్వండి సారు...

మొదటి పేజీ తరువాయి...
అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ సభను నిర్వహించగా గ్రామసభ కంటే ముందు అధికారులు గ్రామంలో



ప్రతి ఇంటిని కళ్ళతో చూసి ఫోన్లో ఫోటోలు తీసిన గుడిసెలలో ఉన్న పేదల ఇళ్ల పేర్లు మాత్రం అధికారులు అతికించిన లిస్టులో మా పేర్లు లేవని నిరుపేదలు గ్రామసభలో అధికారులపై మండిపడ్డారు. పేదలకు రేషన్ కార్డులు రాలేవు పేదలకు ఇల్లు రాలేవు అంటూ మండిపడుతూ ఏ ఉద్దేశంతో ఏ ఆధారంగా కొంతమందిని ఎన్నుకొని మరికొంతమంది పేర్లు లేకుండా చేశారు, ఉంటే అందరి పేర్లు ఉండాలి, సమానంగా ఉండాలి గుడిసెలో ఉన్నోడికి న్యాయం చేసేది పోయి బంగ్లాలో ఉన్నోడికి న్యాయం చేస్తారా? పేదోడి కన్నీళ్లు తుడిచే ప్రభుత్వంగా ఉండాలి గాని పేదోడి కన్నీళ్లను తెచ్చే ప్రభుత్వం నాశనం అయిపోతుందని ప్రజలు శాపనార్ధాలు పెట్టారు. బిసి మండల అధ్యక్షులు రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ ఓ ఆదివాసి గిరిజన ఎమ్మెల్యే అయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫోటోని ఫ్లెక్సీలో పెట్టకపోవడం ఆదివాసీలను అధికారులు ఈ ప్రభుత్వం అగౌరవపరిచినట్టేనని సభలో అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా సంస్థలపై మాట్లాడుతూ ప్రతి పేదోడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. అధికారులకు ప్రజలకు మాటకు మాట కావడంతో ప్రజలంతా గ్రామసభ మధ్యలోనే బైకట్ అంటూ బైకాట్ నినాదాలతో రైతు వేదిక నుంచి బయటకు వెళ్లిపోయారు. ఏదేమైనా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండి భరోసానివ్వాలి కానీ వాళ్ళకి ప్రభుత్వమే శాపంల మారకుండా ప్రతి పథకంలో నిరుపేద కుటుంబాన్ని చూసి వాళ్లకు పథకాలు మొదటి లిస్టులోనే వస్తే బాగుంటుందని పలువురు గ్రామస్తులు అధికారులకు తెలపడం జరిగింది. రైతు రుణమాఫీ సంపూర్ణంగా చెయ్యాలి రైతులకు ఇచ్చిన హామీలు మాట తప్పకుండా పూర్తిస్థాయిలో చేయాలని అధికారులకు వినతి పత్రానికి అందజేసిన రైతులు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గజనంద్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఈఓ స్ఫూర్తి, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం, టిఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గజానంద్ గ్రామస్తులు తదితరులున్నారు.

### సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సారంగాపూర్, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**
ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేస్తున్న సూర్య మేజర్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం సారంగాపూర్ మండల్ తాసిల్దార్ శ్రీదేవి,ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగిందని సూర్య పత్రిక పాత్రికేయుడు టి భోజన్న (దరువు) తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో అహ్మద్, ఏఈఓ ఉమేష్,నంధ్య,సీనియర్ అసిస్టెంట్ సాయినాథ్, జూనియర్ అసిస్టెంట్ నారాయణ సింగ్, డాటా ఎంట్రీ ఆపరేటర్ దినేష్ సిబ్బంది పాల్గొన్నారు.





ఆర్టీసీ డిపోలో

## ఘనంగా డ్రైవర్స్ డే

**నిర్మల్ జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**
ఆర్టీసీ నిర్మల్ డిపోలో ప్రతి సం.రం జనవరి 24 తేదీన డ్రైవర్స్ డే జరుపుతారు.అలాగే ఈ రోజు కూడా ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ మేనేజర్ సొలొమన్ నిర్మల్ జిల్లా పోలీస్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో బస్ డిపో నుండి శివాజీ చౌక్ వరకు ఆర్టీసీ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. వాహనదారులకు పుష్పాలను చాకోలెట్ లను పంచి సలహాలను సూచనలు ఇచ్చారు.మోటార్ సైకిల్ నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని,లైసెన్స్ కలిగి ఉండాలని అతివేగం అజాగ్రత్తగా వాహనాలను నడుపొద్దని సూచించారు.అలాగే కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు.ర్యాలీ అనంతరం సర్వీసులో ఇలాంటి ప్రమాదం చేయకుండా బస్సునడిపిన



డ్రైవర్లు శంకర్ నాయక్,అమర్ సింగ్,గొండయ్య,దశరథ్,అలాగే ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందచేశారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.కార్యక్రమములో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు,ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కళాశాల

## యాజమాన్యం భిక్షాటన

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు స్కాలర్షిప్లను ,కళాశాలకు ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయాలని సారంగాపూర్‌లోని స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు విద్యార్థుల స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నందున కళాశాల నిర్వహణ భారంగా మారిందని తెలిపారు.కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు వేతనాలను ఇవ్వలేక కళాశాల భవనం అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నట్టు అన్నారు.అనంతరం కాకతీయ యూనివర్సిటీ ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రైవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఈసీ మెంబర్ అహ్మద్ పాషా మాట్లాడుతూ టీపీడీ ఎంఏ స్టేట్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టరు.పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్లు మరియు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఈసీ మెంబర్ అహ్మద్ పాష అధ్యాపకులు అప్సానా గోస్కుల ప్రవీణ్ దొడా రమేష్ భూమయ్య శ్రావణ్ గణేష్ విద్యార్థులు ఆడే అంబాజీ తిరు కోవెల నవీన్ పవర్ రాజేష్ యోగేస్ వినయ్ వెంకటేష్ రాజు చరణ్ మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.**

**బెల్లంపల్లి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. రూ,,8.10 లక్షల డీ ఎం ఎఫ్టీ, ఎస్డీఎఫ్ నిధులతో మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో రూ,2.30 కోట్లతో కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి నియోజకవర్గం విద్యా విషయంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బెల్లంపల్లి నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



### గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**- బాలికలు కుటుంబాలకు వెలుగులు నింపే దీపాలు.**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**

బాలికలు జీవితంలో ఉన్నత స్థితిలో నిలిచేందుకు చిన్నతనం నుంచే ఉన్నత బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శుక్రవారం పట్టణంలోని రాంనగర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు బ్యాండు మేళాతో ఘన స్వాగతం పలికారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటామని ఈ ప్రత్యేకమైన రోజు సమాజానికి బాలికల పాత్ర ఎంత ముఖ్యమైందో గుర్తు చేస్తుందని తెలిపారు. బాలికలు కుటుంబాలకు వెలుగులు నింపే దీపాలు. వారి ప్రతిభ, కృషి దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అతిథులు, ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యార్థులందరికీ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలకు సరైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారిని కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా, సమాజ నిర్మాణంలో వారి పాత్రను గుర్తించడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. ఒక బాలిక చదువుకుంటే, ఒక్క కుటుంబమే కాదు, ఒక సమాజం విద్యావంతం అవుతుందన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం బేటీ బచావో, బేటీ పడావో, సుఖన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలకు ఇప్పటినుంచే ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు అనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణతో ఉంటూ చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని బాలిక విద్య ఆవశ్యకతను వివరించారు.




దేశాభివృద్ధి ఆడపిల్లల చదువుతో ముడిపడి ఉందని తెలిపారు. విద్యతో పాటుగా పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. సమాజంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 1098 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలని సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సెల్ఫీ కేంద్రం వద్ద ఫోటోలు దిగారు. అధికారులు విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులంతా భాద్యతగా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిటిడిఓ అంబాజి, మెప్మా పిడి సుభాష్, నిర్మల్ పట్టణ ఎంఈవో నాగేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారాం, మిషన్ శక్తి సమన్వయకర్త సవిత, సీడబ్ల్యూసీ ఛైర్మెన్ వాహీద్, సిడిపివోలు, ఇతర అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పనులు పూర్తి చేయాలి

**... ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ**

**తలమడుగు జనవరి 24 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల కేంద్రంలోని నూతనంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నారు ఆ పనులను శుక్రవారం రోజు అదిలాబాద్ జిల్లా నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ ఆకస్మికంగా సందర్శించి పనులను



పరిశీలించడం జరిగింది. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని త్వరలో ఈ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించే దిశగా పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేసుకొని ప్రజలకు ఆసుపత్రిని అతి త్వరలో అందించే దిశగా ముందుకు కదులుతున్నామని ఈ హాస్పిటల్ పై జిల్లా కలెక్టర్ కూడా శ్రద్ధ చూపుతున్నారు వారు కూడా ఈ ఆస్పత్రినీ ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా ప్రారంభించాలనే నిర్ణయం పై ఉన్నట్లు నేను కూడా కలెక్టర్ ఆదేశాల మేరకే ఇక్కడికి రావడం జరిగిందని డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆయన వెంట మండల వాసులు పద్మకర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

## కొట్టాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు ముహూర్తం ఖరారు

**బోథ్, జనవరి 24,,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణ సినిమా టాకీస్ ఆవరణలో గల పురాతన శ్రీ కొట్టాల



పోచమ్మ ఆలయంలో ఈనెల 30,31 ఫిబ్రవరి 1 మూడు రోజులలో నూతన పోచమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పురస్కరించుకొని శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అంతేకాకుండ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కొట్టాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కు ఆహ్వానించిడం జరిగినది.ఈ సందర్భంగా బొత్‌లోని బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం గుండా అయ్యప్ప సన్నిధానం గుండా రజక సంఘం భవనం వైపు ఒక రోడ్డు,, ఫారెస్ట్ గెస్ట్ హౌస్ నుండి మైసమ్మ గుడి నుండి పిప్పల్ దారికి వెళ్లే రోడ్డు వరకు ఒక రోడ్డు, వేయాలి అనికోరడం జరిగినది.దినికి స్పందించిన ఎమ్మెల్యే నెల లోపు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా నారాయణ గౌడ్

**నిర్మల్ జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా పొన్నం నారాయణ గౌడ్ ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య శుక్రవారం



నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీలను ఐక్యం చేసి బీసీల సమస్యల పరిష్కారం కొరకు పూర్తిగా కృషి చేస్తామని, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆర్ కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

## మా సర్వీస్ రోడ్డు
# మాకు కావాలి

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

మా సర్వీస్ రోడ్డు మాకు కావాలని సోన్ మండలం కడ్తాల్ గ్రామస్థుల అధ్వర్యంలో శుక్రవారం. నిర్మల్ పట్టణం విశ్రాంతి భవనంలో అఖిలపక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ సర్విసు రోడ్డు నుంచి స్కూలు పిల్లలు, పశువులు,వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేవారు ఎక్కువగా ఈ సర్విసు రోడ్డు నుంచి గ్రామస్థులు పనుల నిమిత్తం వెళ్తారు.పెద్ద పెద్ద వాహనాలు వస్తే కాలుష్యంతో పాటు రహదారి ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయె అవకాశం ఉన్నదని అభిప్రాయం వ్యక్తం చేశారు, న్యాయ నిపుణులు సూచన మేరకు. భవిష్యత్తులో మా సమస్య పరిష్కారం కాకుంటే సుప్రీం కోర్టుకి వెళ్తామని అన్నారు. మా సమస్య వారం రోజుల్లో పరిష్కారం చేయకుంటే మండలంలోని అన్ని గ్రామలను కలుపుకోని భారీ బహిరంగసభ నిర్వహిస్తూ ఎన్.హెచ్. 44 రోడ్డును అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి మల్లారెడ్డి, నూతన్ కుమార్, రామ్ లక్ష్మణ్,రాజు, కృష్ణవేణి, ఎం.సి. లింగన్న తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీ కార్యాలయం
# కార్యకర్తల సమావేశం సమావేశం

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో నూతనంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన టాకూర్ ధన్ సింగ్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో కేంద్ర పార్టీ ఇచ్చిన సంవిదాన్ సే గౌరవ్ అభియాన్ కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది. రిపబ్లిక్ డే కార్యక్రమ నిర్వహణ తదితర విషయాలు చర్చిండమైనది, అనంతరం నూతనంగా పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన ఠాకూర్ ధన్ సింగ్ ని శాలువాతో సన్మాణించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుముళ్ల పోశం, బంగారి వేణుగోపాల్, కుమ్మరి మల్లయ్య, సంత్ రామ్, కుమ్మరి రామ్ కిషోర్, వరుమని లక్ష్మణ్, ఉర్సు నర్సయ్య, కనుకుంట్ల శ్రీనివాస్, రాంటెంకి ఉషాన్న తదితరురులు పాల్గొన్నారు.



# కస్తూరి బా పాఠశాల ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని కస్తూరిబా పాఠశాల ఉర్దూ మీడియం పదొవ తరగతి విద్యార్థులకు పట్టణ ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండీ శబరుద్దీన్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణి చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బైగ్, మల్లపల్లి కార్పొరేటర్ జాఫర్ ఖాన్ చేతుల మీదగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే విద్య ప్రధానమని, విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రాబోయె మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేయడనికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఐఎంఐఎం పార్టీ సభ్యులు శబ్బర్ ఉద్దిన్, ఎంఐఎం పార్టీ ప్రెసిడెంట్ నిజాముద్దీన్, వాజీద్ యాఖుబ్, యూసుఫ్ సమీర్, ముక్రంజ, హాఫిజ్, సలీం, మున్నా తదితరులు పాల్గొన్నారు.




## కొత్త పట్టాలకు రైతు భరోసా
# దరఖాస్తులు చేసుకోవాలి

**పెంబి, జనవరి 24,సూర్య మేజర్ న్యూస్:**

ప్రస్తుతం సాగులో ఉన్న భూములకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రైతు భరోసా పంట పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నట్టుగా పెంబి మండల వ్యవసాయ అధికారి నవీన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో నవీన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి ఒకటో తారీకు వరకు కొత్తగా పట్టా పాస్ బుక్కులు పొందిన రైతులందరూ కూడా తప్పనిసరిగా ఈ ఎండాకాలం సీజన్ కు సంబంధించి రైతుబంధు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను రైతులు వ్యవసాయ విస్తరణ అధికారికి గానీ మండల వ్యవసాయ కార్యాలయంలో కానీ సమర్పించాలని ఈ సందర్భంగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజ్ కుమార్,లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామ సభలో ఫీల్డ్ అసిస్టెంట్ పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**సారంగాపూర్, సూర్య మేజర్ న్యూస్**

వీధి నిర్వహణలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నిర్మల్ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు టి సాయేంధర్ అన్నారు. సోన్ మండల్ సాకేర గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పై కొందరు వ్యక్తులు కావాలని చొక్కా పట్టుకొని అధికారుల ముందే దాడి చేయడం మంచిది కాదని, దాడి చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ పాఠశాలను
# కాపాడుకోవాలి
### - విద్యార్థులకు తోడుగా ఉండాలి

**తలమడుగు,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అర్లి(కే ) గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో బూట్లు, సాక్సులు, బెల్టులు, టై లను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మా వంతుగా తోచిన సహాయాన్ని విద్యార్థుల పట్ల మా యూత్ కున్న గౌరవంతో పాఠశాల పై ఉన్న ప్రేమతో ఇవి పంపిణీ చేయడం జరిగిందని ఇలాంటి చిన్నచిన్న పాఠశాలలకు మేమే గ్రామాలలో కూడా ఏదో ఒక విధంగా ప్రభుత్వ పాఠశాలకు సహాయం చేస్తూ ఉంటే నిరుపేద పిల్లలు అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని చదువుకున్న పాఠశాలను మరవద్దు ప్రతి ఒక్కరు వారి వారి పాఠశాలను కాపాడుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య యూత్ అధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి ప్రధానోపాధ్యాయులు బి సంజీవ్ కుమార్ మాజీ సర్పంచ్ నారు కిష్టన్న చిలుకూరి రమేష్ రెడ్డి ఎనుగంటి శ్రీకాంత్ కొరండ్ల పురుషోత్తం బోండ్ల ప్రశాంత్ శ్రీకాంత్ రెడ్డి సుధాకర్ సాయి కంది స్వామి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.




## మందమర్రి ఏరియా నుండి
# 12 మంది ఉత్తమ కార్మికుల ఎంపిక
### - పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్

**మందమర్రి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

78 వ స్వతంత్ర వేడుకల్లో భాగంగా మందమర్రి ఏరియాలో పలు విభాగాల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన 12 మందిని ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేశామని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలోని ఆర్కే ఓసిపి లో ఫోర్ మెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రిషన్) గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ అబ్బాస్ ఉత్తమ సింగరేణియన్ గా ఎంపికయ్యాడని, ఆయనను సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలోనీ సెంట్రల్ ఫంక్షన్ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి సీ%డ%ఎండి బలరాం ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఏరియాలోని వివిధ గనుల్లో విధులు నిర్వహిస్తున్న 12 మంది కార్మికులను ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేసి సింగరేణి పాఠశాల మైదానంలో జరిగే 78 వ గణతంత్ర వేడుకల్లో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిలో ఏ శ్రవణ్ కుమార్ ఫిట్టర్ శాంతిఖని, దుర్గం రాజేష్ జనరల్ మజ్దూర్ శాంతిఖని, ఎన్ సుభాష్ చంద్రబోస్ ఓవర్ మెన్ కాసిపేట2, గుగులోత్ సురేష్ ఫిట్టర్ కాసిపేట 2, లీనాల వెంకటయ్య లైన్ మెన్ కాసిపేట గని, కడారి శ్రీనివాస్ ట్రామర్ కాసిపేట గని, ఎండి చాంద్ హాలేజీ ఆపరేటర్ కేకే 5, బండారి తిరుపతి ఓవర్ మెన్ కేకే 5, జి శ్రీనివాస్ హెడ్ ఓవర్ మెన్ కే కే 5, కే రమేష్ వెల్డర్ కేకే ఓసిపి, సిహెచ్ రమేష్ ఎంవి డ్రైవర్ ఆర్కేపీ ఓసిపి, కొండు శేషన్ కుమార్ జనరల్ మజ్దూర్ ఆర్కే ఓసిపి లు ఎంపికయ్యారు. వీరిని ఈనెల 26న ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరుగుతుందని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలు ప్రారంభం

**సోన్,జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోన్ మండలం సిద్దులకుంట గ్రామ ఉన్నత పాఠశాలలో ఉప ప్రధానోపాధ్యాయులు



చంద్రశేఖర రావు ఆటల పోటీలు ప్రారంభించారు.బాలురకు కబడ్డీ,ఖోఖో,క్రికెట్,బాలికలకు ముగ్గులు,తాడాట మొదలైనవి ఉంటాయని ఆటల ద్వారా శారీరకధారుఢ్యం మెరుగవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు,ఉపాధ్యాయులు కడారి దశరథ్, భూమా రెడ్డి,తగల పెల్లి నరేందర్,ముర్తుజాఖాన్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం–సేవలలో అతి గొప్పదనం

## ఆపదలో ఉన్నవారికి రక్తందానం చేసిన నిఖిల్

**భైంసా టౌన్,జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

రుషికేశ్ హాస్పటల్లో శ్రీకాంత్ అనే పేషంట్కు అత్యవసరంగా రక్తం అవసరం అవ్వగా డాక్టర్ సింధు బ్లడ్ డోనర్స్ గ్రూపుకు సమాచారం అందించారు.గ్రూప్ ద్వారా విషయం తెలుసుకున్న నిఖిల్ రెస్టారెంట్ ఓనర్ అనంతుల నిఖిల్ రక్తనిధి కేంద్రానికి వచ్చి రక్తదానం చేయడం జరిగింది.ఇప్పటివరకు నిఖిల్ 18సార్లు రక్తదానం చేస్తూ అందరికీ




ఆదర్శంగా నిలుస్తున్నారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నిఖిల్‌ను రోగి బంధువులు,ఆసుపత్రి సిబ్బంది, అభినందించారు.అనంతరం భైంసా బ్లడ్ డోనార్స్ గ్రూప్ అధినేత సురేష్ మాట్లాడుతూ రక్తదానంతో రోగుల ప్రాణాలను కాపాడే శక్తి ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు




**- తిర్యాని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డిడి రమాదేవి**

**తిర్యాణి జనవరి 24 సూర్య మేజర్ న్యూస్**

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు కూడా నిరుత్సాహంకు లోను కాకూడదని తిర్యాని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డిడి రమాదేవి అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని తిర్యాణి గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అర్హుల జాబితాను చదివి వినిపించారు. అందులో కొన్ని చనిపోయిన వాళ్ళ పేర్లు ఒకే ఇంట్లో ఇద్దరు లబ్ధిదారులు ఉండడం ఇప్పటివరకు ఉపాధి పనికి వెళ్ళని వారి పేరు రావడంతో గ్రామపంచాయతీ ప్రజలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. కొద్దిసేపు గందరగోరంగా మారిన దీంతో అధికారులు వాటిని సరిచేసి తూజి జాబితాను ప్రకటిస్తామని తెలపడంతో ప్రజలు శాంతించారు. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హులై ఉంటే ప్రభుత్వ పథకాలు అందుతాయని డిడి రమాదేవి తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ ప్రజలకు నచ్చుజెప్పారు. ఇంకెవరైనా అర్హులై ఉండి జాబితాలో పేరు రాకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, ఏపీవో ఉస్మాని, ఏఈఓ వినోద్, తాసిల్దార్ జూనియర్ అసిస్టెంట్ సాయి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, కారోబార్ తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలని తాసిల్దార్‌కు వినతి పత్రం

**నేరడిగొండ జనవరి 24. సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని స్థానిక సాయి చైతన్య డిగ్రీ కళాశాల నేరడిగొండ



ప్రిన్సిపల్ సామ రాజ్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్లు రాక విద్యార్థులు మరియు అధ్యాపకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్కాలర్షిప్పులు రాక చాలా విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు .అదేవిధంగా కళాశాలలపై ఆధారపడి ఉన్న ఆద్యాపకులు రోడ్డుమీద పడుతున్న పరిస్థితి నెలకొంటుంది అన్నారు. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను ను విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి కొమరం భీం విగ్రహానికి నేరడిగొండ తహసిల్దార్ గారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉసికేలా కార్తీక్ మరియు వైస్ ప్రిన్సిపల్ శరత్ కళాశాల అధ్యాపకులు లింగన్న ,ముకుందు రావు, రాజశేఖర్ ,రవి, దినేష్,సాయి, అరవింద్ పాల్గొన్నారు.

### రైతు కుటుంబానికి పరామర్శించిన

## బిఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీ.

**గుడిహత్నూర్,జనవరి:24 మేజర్ సూర్య న్యూస్:**

రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవద్దని మాజీమంత్రి బిఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని నెరడిగొండ తాండా కు చెందినయువరైతుఆడే.గజానంద్ కొన్ని నెలల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడంతో అతని కుటుంబానికి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు రైతు కమిటీ సభ్యులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, జోగు రామన్న,బాజిరెడ్డి గోవర్ధన్,రసమయి బాలకిషన్, అంజయ్యయాదవ్,ఎమ్మెల్సీలు ఎం.సి.కోటిరెడ్డి,యాదవ రెడ్డి,బొథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమిటీని నియమించడం జరిగిందని అందులో భాగంగానే రైతు కుటుంబాన్ని పరామర్శించడం జరుగుతుందన్నారు. కెసిఆర్ పది ఏండ్ల పాలనలో రైతులకు కంటికి రెప్పల కాపాడుకున్నారని కానీ కాంగ్రెస్ పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే ఐదేళ్ల తర్వాత రాష్ట్రంలో కచ్చితంగా కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని రైతులకు అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.రైతు ఆడే గజానంద్ కుటుంబానికి తన వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**కడెం,జనవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ఇందిర మహిళశక్తి పథకంలో భాగంగ ఈడిఐఐ యాక్సెంచర్



ఆధ్వర్యంలో 26 రోజులు శిక్షణ పొందిన మహిళలకు సిఎఫ్సి సెంటర్ను, సంచార వాహనాన్ని శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కామన్ ఫెసిలిటీ సెంటర్ ద్వారా మహిళలు చేపల పచ్చడి,రొయ్యల పచ్చడి, ఎండు చేపలు తదితర వాటిని విక్రయాలు జరుపుతూ మహిళల అభివృద్ధికి ఈ పథకం ఎంతోగానో కృషి చేస్తుందన్నారు. వీటిని తయారీతో పాటు ఎక్స్పైరీ డేట్ ను సైతం యాడ్ చేసి నాణ్యతగా విక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ దేవేందర్ నాయక్ మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**కాసిపేట, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని కాసిపేట మొదటి గనిలో అండర్ గ్రౌండ్ ఉద్యోగులు 16 కన్న తక్కువ మాస్టర్లు, సర్ఫేస్ ఉద్యోగులు 20 మాస్టర్లు కన్నా తక్కువ డ్యూటీలు చేసిన 65 మంది ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గైర్హాజరు వల్ల కంపెనీకి, ఉద్యోగుల కుటుంబాలకు జరిగే నష్టాన్ని ఉద్యోగులకు గని మేనేజర్ భూశంకరయ్య వివరించారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ నిఖిల్ అయ్యర్, ఏఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి ధాగం మల్లేష్, గని పిట్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య

**కాసిపేట,జనవరి 24, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని పెద్దనపల్లి న్యూ కాలనీకి చెందిన ఇలా సాగరం ఆశాలు (55) షుగర్ వ్యాది, తిమ్మిర్లు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఈ నెల 22వ తేదీ సాయంత్రం తన ఇంట్లోని పైపుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా అతని కుటుంబ సభ్యులు వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుడు పరిశీలించి మరణించినట్లు ధృవీకరించాడని అతని కొడుకు ఇలా సాగరం ప్రశాంత్ కాసిపేట పోలీస్ స్టేషన్లో తగు చర్య కొరకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు

## శంకుస్థాపన చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**- ఎలాంటి అవసరం ఉన్న 24 గంటలు అందుబాటులో ఉంటా**

**- కోటి 20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ**

**ఇచ్చోడా/ సిరికొండ, జనవరి 24,సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని సుంకిడి గ్రామంలో శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్



జాధవ్ పర్యటించి నూతన అంగన్ వాడి భవన నిర్మణానికి రూ. 12 లక్షలతో , గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 లక్షలతో ,ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పాండుగుడా వరకు రూ. 1 కోటి 20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రీకెట్ పోటీలను ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్

**ఇచ్చోడ, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

మండల దబా (బి ) గ్రామంలో టైగర్ యూత్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న క్రీకెట్ పోటీలను శుక్రవారం ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ క్రీకెట్ పోటీలను ప్రశాంతంగా నిర్వహించాలని అందరూ కలిసి మెలిసి ఆడుకోవాలని ఆటలలో గెలుపోటములు సహజం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్లెం నాయారణ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సేల్ అధ్యక్షులు , ఇచ్చోడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి కిరణ్, యువ నాయకులు సద్దాం, లఖన్ తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు

## భూమి పూజ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ జనవరి. 24. సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు అండగా ఉంటానని గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను అభివృద్ధి పనులకు సహకరిస్తాని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడూర్ గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు 51 లక్షలతోనిధులతో భూమి పూజ చేశారు. ఎ వె ్మ ల్యే న ు ఘ ు న ం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి, రవీందర్ రెడ్డి, పండరి, శ్రీనివాసరెడ్డి, ఫయాజ్, మహేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.



# తాండూర్ లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**బెల్లంపల్లి,జనవరి 24,సూర్య మేజర్ న్యూస్:**

కంటికి రూపం ఇంటికి దీపం మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్లే మని రూపం సమాజానికి వెలుగు ఆడపిల్ల అని మాదారం ఎస్సై సౌజన్య అన్నారు. శుక్రవారం వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో తాండూర్ మండల కేంద్రంలోని తంగళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికల హక్కులు విద్య ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మూసధోరణలు, మూఢనమ్మకాలు, మూసపద్ధతులను సవాలు చేస్తూ జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని 2025 వచ్చినా ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లలపై వివక్ష ఉందని చదువు ఉద్యోగం పెళ్లి విషయంలో వారిని వెనక్కి లాగేస్తున్నవారు కూడా ఉన్నారని, ముఖ్యంగా లింగ వివక్ష బాల్య వివాహాలు సమస్యలను పరిష్కరించడానికి బాలికలకు అవసరమైన మద్దతు కల్పించడంపై దృష్టి పెట్టడమే ఈ జాతీయ దినోత్సవ ప్రాముఖ్యతని అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు బాలిక దినోత్సవం సందర్భంగా పాటల పోటీలు వ్యక్తిత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారందరికీ జనవరి 26 రోజున బహుమతులు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్




ఇంటర్నేషనల్ వి 107 ఏ జిల్లా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కేశెట్టి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్, కార్యదర్శి కాసానగొట్టు మని కృష్ణ, కోశాధికారి రాచకొండ మహేష్, మాజీ అధ్యక్షులు కాసం భాస్కర్,గందె వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, అరుణ, నరేందర్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన అందరికీ

# సంక్షేమ పథకాలు అందిస్తాం

## -కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంకిడి జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం వాంకిడి మండలంలోని జైత్పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) ఎం.డేవిడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కులగణన సర్వే, ప్రజావాణి కార్యక్రమాలలో అందిన దరఖాస్తులను క్రోడీకరించి ఇంటింటి సర్వే నిర్వహించి జాబితాలను రూపొందించడం జరిగిందని అన్నారు. అర్హత కలిగి ఉండి జాబితాలో పేర్తు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే అభ్యంతరాలను తెలిపినట్లైతే క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద సాగుకు యోగ్యం గల భూముల వివరాలు తయారు చేయడం జరిగిందని, యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, ప్లాట్లు, వెంచర్లు, కాలనీలు, భూసేకరణ కింద తీసుకున్న భూములను జాబిత నుంచి తొలగించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కోసం, వివరాల మార్పు చేర్పుల కోసం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన నిరుపేదలు, వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజులు పనులు చేసి ఉండాలని, -భూమిలేని వారికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి తహశీల్దార్ రియాజ్ అలీ, ఏపివో శ్రావణ్ కుమార్, ఆర్ ఐ మాజిత్, వ్యవసాయ, పంచాయతి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంకిడి జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వలు, రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, వారి ఆరోగ్య సమస్యలపై మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన ఔషధ నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఆత్మహత్యల పాపం బీఆర్ఎస్ పార్టీ దే

## - బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి

**బోథ్, జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టంకంగా చేపట్టిన నాలుగు గ్యారంటీల అమలుకోసం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రతి పక్షాలు అనవసరంగా రాద్ధంతం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులకు న్యాయంగా దక్కవలసిన సబ్సిడీలను ఎత్తివేసి కేవలం రైతు బంధు అనే ఒక పథకాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్ల రైతుల సంపదను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిరి చేశారని,మద్దతు ధర కల్పించకుండా దళారుల వద్దనే అధికారం నుంచి పలు వ్యవస్థలను నాశనం చేశారని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలకు మద్దతు ధర కల్పిస్తూ,బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టి రైతు కంటిలో కన్నీటికి బదులు సంతోషాన్ని నింపారని, రైతు భరోసా పథకాన్ని రియల్టర్లకు, బడ పెట్టుబడిదారులకు మినహాయించి రైతులకే అందించే విధంగా కృషి చేస్తున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఏ ఒక్క రాష్ట్రంలో రైతు రుణమాఫీ అమలు చేయలేక పోఇందని ఇదేవచేశారు. ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడాం మానుకోవాలని, ప్రజలకి అవసరమైన ప్రజా ప్రభుత్వం నిర్ణయాలకు మద్దతుగా ఉండాలని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ గ్రామం నేరడిగొండ తండాలో చనిపోయిన రైతు ఆడే గజానంద్ నాయక్ కి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు డబ్బులు జమ చేశారని, రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉండటం వల్ల ఆయనకు రుణమాఫీ కాలేదని దీని రాజకీయంగా బి ఆర్ ఎస్ శ్రేణులు రాజకీయ లబ్ధిగా వాడుకొని ఆత్మహత్యలను కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, రైతు నాయకుడు గడ్డలు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబుద్ పాల్గొన్నారు.



ఖానాపూర్ పట్టణంలోని

# అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నాం

## - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ , సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని వార్డుల అభివృద్ధికి 4 కోట్ల 80 రూపాయలతో మంజూరు చేసి తాగునీటి సమస్యలతో పాటు రోడ్డు,మురికి కాలువలను సమస్యలను పరిష్కరించామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక సంఘ సభ్యుల సాధారణ సమావేశంలో పాల్గొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాబోయే రోజుల్లో అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి చేశామని తెలిపారు. అన్ని సౌకర్యాలను కల్పించడంలో కృషి చేస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలపై చేస్తున్న గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అయ్యే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. సంక్షేమ పథకాలలో పేరు రానివారు ఆందోళన చెందకుండా గ్రామ సభలలో ఆర్జీలను నింపి ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని, అపోహాలు విడాలన్నారు. అనంతరం పలు వార్డుల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరయ్యారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం , వైస్ చైర్మన్ కావలి సంతోష్ , కౌన్సిలర్స్ నాయకులు కారంగుల సంకీర్తన సుమన్, జన్నరపు విజయలక్ష్మి శంకర్ , నాయిని స్రవంతి సంతోష్ , పరిమి లత సురేష్ ,అఫ్రీన్ అమనుల్లా ఖాన్ , కిషోర్ నాయక్ , అబ్దుల్ ఖలీల్ , కుర్మా శ్రీనివాస్ పౌజియ షబ్బీర్ పాష , కో ఆప్షన్ సభ్యులు బండారి కిషోర్ , మలన్ సుల్తానా , మున్సిపల్ కమిషనర్ మనోహర్ , మండల అధ్యక్షులు దోనికెని దయానంద్ , పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ , మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**కడెం,జనవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సరిత అన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తుగా కడెం లోని ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించిన వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ మామిడి స్వామి, కళాశాల ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జీగా నరేష్ గౌడ్

**జన్నారం, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి గా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన పోడేటి నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు అ సంస్థ వ్యవస్తపకుడు జోగినపెల్లి సంతోష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తనను ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జిగా నియమించడంపట్ల వ్యవస్థాపకులు జోగిన పెల్లి సంతోష్ కుమార్, ఖానాపూర్ బీ ఆర్ ఎస్ నాయకులు పూర్ణ చందర్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# 2 కె రన్ ను విజయవంతం చేయాలి

## - అంబేద్కర్ సంఘం నాయకులు

**వాంకిడి జనవరి 24,సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న అంబేద్కర్



సంఘం ఆధ్వర్యంలో 2 కే రన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శుక్రవారం ఆ సంఘం నాయకులు తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొనే యువతకు టీషర్టు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఖోబ్రగడె విలాస్, దుర్గం హంజరాజ్, ఉప్రె విజయ్, సురేష్, రోషన్, మనోజ్, దుర్గం దీపక్, జాడె పాండు, తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**బెల్లంపల్లి, జనవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చులాపూర్ గ్రామ శివారులో గల పెద్దమడుగు నీటి కుంటలో చేపలు పట్టడానికి వెళ్లి జక్కుల మొండి (50)అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాళ్ళపేట (చాకేపల్లి) గ్రామానికి చెందిన జక్కుల మొండి,గురువారం సాయంత్రం చేపలు పట్టడానికి అచ్చులాపూర్ గ్రామ శివారులో ఉన్న పెద్ద మడుగులోకి వెళ్ళి వల వేస్తూ ప్రమాదవశాత్తూ వల కాళ్ళకు చేతులకు చుట్టుకొని మృతి చెందినట్లు ఎస్ఐ తెలుపారు. మృతుడి తల్లి జక్కుల వెంకమ్మ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.